క్లుప్తంగా

జాతర పోస్టరావిష్కరణ



కాటారం: ప్రాచీన చరిత్ర, దైవ ప్రాముఖ్యత కలిగిన కాటారం మండలం ప్రతాపగిరి గొంతెమ్మ గుట్టపై నేటినుంచి 22 వరకు జరిగే ప్రతాపగిరి గొంతెమ్మ లక్ష్మీదేవర గుట్ట జాతరను విజయవంతం చేయాలని నాయకపోడ్ సంఘం జిల్లా అధ్యక్షుడు గొట్టం భూమయ్య, జిల్లా ప్రధాన కార్యదర్శి గుంటి రమేశ్ కోరారు. కాటారం మండల కేంద్రంలో గురువారం జాతర పోస్టర్‌ను జాతర కమిటీ సభ్యులతో కలిసి ఆవిష్కరించారు. ఆదివాసీ, గిరిజన ఆరాధ్య దైవాలను కొలుస్తూ నిర్వహించే ఈ జాతరకు భక్తులు అధిక సంఖ్యలో తరలిరావాలని కోరారు. ఈ కార్యక్రమంలో నాయకపోడ్ సంఘం ఉపాధ్యక్షుడు బెల్లంకొండ పోచయ్య, డివిజన్ అధ్యక్షుడు రవీందర్, గొంతమ్మ గుట్ట ఆలయ కమిటీ అధ్యక్షుడు గుంటి కిష్టయ్య, ఉపాధ్యక్షుడు గుంటి కృష్ణయ్య, గౌరవ అధ్యక్షుడు గుంటి మదునయ్య, నాయకులు వెంకట్రాజం పాల్గొన్నారు.

ఎస్సీ వర్గీకరణకు ఒప్పించాలి

భూపాలపల్లి రూరల్: ఎస్సీ వర్గీకరణ చేపట్టే విధంగా బీజేపీ అధిస్టానాన్ని స్థానిక నాయకులు ఒప్పించాలని ఎమ్మార్పీఎస్‌జిల్లా కన్వీనర్ బట్టు విజయ్ డిమాండ్ చేశారు. ఈ మేరకు గురువారం ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో బీజేపీ పార్టీ కార్యాలయంలో ఆ పార్టీ జిల్లా అధ్యక్షుడు కన్నంయుగేందర్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా విజయ్ మాట్లాడుతూ.. ఎస్సీ వర్గీకరణ కోసం 28 సంవత్సరాల నుంచి ఎమ్మార్పీఎస్ ఆందోళనలు, పోరాటాలు చేస్తున్న ప్రభుత్వాలు పట్టించుకోవడం లేదన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు దోర్నాల భరత్, రాజు, పవన్, అశోక్, లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

చెక్కు అందజేత



కాళేశ్వరం: మహదేవపూర్ మండలం కాళేశ్వరం గ్రామానికి చెందిన తాళ్ల విద్యాన్స్‌రెడ్డి ఇటీవల అనారోగ్య కారణాలతో ప్రైవేట్ ఆస్పత్రిలో చికిత్స పొందాడు. దీంతో ఆర్థిక సాయం కోసం సీఎంఆర్‌ఎఫ్‌కు దరఖాస్తు చేసుకోగా రూ.46,500 విలువ గల చెక్కు మంజూరైంది. ఈ చెక్కును కాంగ్రెస్‌పార్టీ నాయకులు కామిడి శ్రీనివాసరెడ్డి, మంగాయి లక్ష్మణ్, అరుణ్ గురువారం బాధిత కుటుంబ సభ్యులకు అందజేశారు. ఎమ్మెల్యే దుద్దిళ్ల శ్రీధర్‌బాబు ఆదేశాల మేరకు అందజేసినట్లు తెలిపారు.

అప్రమత్తంగా ఉండాలి

టేకుమట్ల/రేగొండ: గ్రామాల్లో చైన్ స్నాచింగ్ దొంగలపై మహిళలు అప్రమత్తంగా ఉండాలని టేకుమట్ల, రేగొండ ఎస్సైలు చల్ల రాజు, శ్రీకాంత్‌రెడ్డిలు గురువారం వేర్వేరు ప్రకటనలో పేర్కొన్నారు. గ్రామాల్లో గుర్తు తెలియని వ్యక్తులు సంచరిస్తే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని కోరారు. మహిళలు శుభ కార్యక్రమాలకు వెళ్లేటప్పుడు ఒంటరిగా కాకుండా కుటుంబ సభ్యులతో కలిసి వెళ్లాలని, ఒంటరి మహిళలే లక్ష్యంగా చైన్ స్నాచింగ్ చోరీలకు పాల్పడుతారన్నారు.

బీజేవైఎం మండల అధ్యక్షుడిగా శ్రీధర్‌గౌడ్



మొగుళ్లపల్లి: బీజెవైఎం మండల అధ్యక్షుడిగా మండలంలోని ఇస్సిపేట గ్రామానికి చెందిన బత్తిని శ్రీధర్‌గౌడ్‌ను నియమించినట్లు బీజేపీ మండల అధ్యక్షుడు చెవ్వ శేషగిరి గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. కాగా తన నియమాకానికి సహకరించిన బీజేపీ రాష్ట్ర అధికారి ప్రతినిధి చందుపట్ల కీర్తిరెడ్డి, జిల్లా అధ్యక్షుడు కన్నం యుగేందర్, బీజేవైఎం జిల్లా అధ్యక్షుడు శశికుమార్‌యాదవ్, రవీందర్‌రెడ్డికి శ్రీధర్‌గౌడ్ కృతజ్ఞతలు తెలిపారు.

పేదలకు అండగా సీఎంఆర్‌ఎఫ్

వెంకటాపురం(ఎం): రాష్ట్రంలోని నిరుపేద కుటుంబాలకు సీఎం రిలీఫ్‌ఫండ్ పథకం అండగా నిలుస్తుందని ఎంపీపీ రజిత, జెడ్పీటీసీ గైరుద్రమాదేవి అన్నారు. బీఆర్‌ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు లింగాల రమణారెడ్డి అధ్యక్షతన ఏర్పాటు చేసిన సీఎం రిలీఫ్‌ఫండ్ చెక్కుల పంపిణీ కార్యక్రమంలో వారు ముఖ్య అతిథులుగా పాల్గొని చెక్కులను అందజేశారు. మాలవాడకు చెందిన సౌజన్యకు రూ.20,000, రామానుజాపూర్‌కు చెందిన జనార్దన్‌రెడ్డికు రూ.1,50,000, చెంచుకాలనికి చెందిన రాజారానికి రూ.40,000, గుంటూరుపల్లికి చెందిన కమలాకర్‌కు రూ.25,000 విలువగల చెక్కులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో వెంకటాపురం సర్పంచ్ మెడబోయిన అశోక్, ఎంపీటీసీ అనిత వీరమల్లుగౌడ్, గ్రామ కమిటీ అధ్యక్షుడు నర్ర భద్రయ్య, మాజీ ఎంపీటీసీ దగ్గు ప్రభాకర్ రావు, నారాయణపూర్ మాజీ సర్పంచ్ భాషవేణి జ్ఞానేందర్ పాల్గొన్నారు.



భూపాలపల్లి రూరల్: కొంపెల్లిలో కంటి వెలుగు కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్న జెడ్పీ వైస్ చైర్‌పర్సన్ శోభ



మహాదేవపూర్‌లో..



మహాముత్తారంలో..



మల్హర్‌లో..

కంటి పరీక్షలు చేయించుకోవాలి

కాటారం: ప్రతి ఒక్కరూ కంటి పరీక్షలు చేయించుకోవాలని జెడ్పీ చైర్‌పర్సన్ జక్కు శ్రీహర్షినిరాకేశ్, మంథని ఎమ్మెల్యే శ్రీధర్‌బాబు అన్నారు. కాటారం మండల కేంద్రంలోని ప్రభుత్వ ఆరోగ్య కేంద్రంలో కంటివెలుగు కార్యక్రమాన్ని గురువారం వారు ప్రారంభించారు. ఈ సందర్భంగా జెడ్పీ చైర్‌పర్సన్ మాట్లాడుతూ.. రాష్ట్రంలో అంధత్వం రూపుమాపి ఏ ఒక్కరు కంటి సంబంధిత వ్యాధులతో బాధపడకూడదనే గొప్ప ఉద్దేశ్యంతో ముఖ్యమంత్రి కేసీఆర్ కంటి వెలుగు కార్యక్రమానికి శ్రీకారం చుట్టారని పేర్కొన్నారు. మంథని ఎమ్మెల్యే శ్రీధర్‌బాబు మాట్లాడుతూ.. కంటి వెలుగు కార్యక్రమాన్ని ప్రతి ఏడాది నిర్వహించేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ పంతకాని సమ్మయ్య, మండల ప్రత్యేకాధికారి సంజీవరావు, సర్పంచ్ తోట రాధమ్మ, ఎంపీడీఓ పెద్ది ఆంజనేయులు, ఎంపీటీసీ జాడి మహేశ్వరీ తదితరులు పాల్గొన్నారు.

కంటి వెలుగు వద్ద అసౌకర్యాలు

మండల కేంద్రంలోని పీఎచ్‌సీతో పాటు కొత్తపల్లి ప్రభుత్వ పాఠశాలలో నిర్వహించిన కంటివెలుగు కార్యక్రమం వద్ద సౌకర్యాలు కల్పించకపోవడంతో ప్రజలు ఇబ్బంది పడాడ్డారు. సౌకర్యాల కల్పనలో అధికారులు విఫలమయ్యారు. రిజిస్ట్రేషన్ ప్రక్రియలో అధికారులు, సిబ్బంది సమన్వయ లోపం కారణంగా రోగులు గంటల తరబడి లైన్లో వేచి ఉండాల్సి వచ్చింది. ప్రజలు ఎండలో నిల్చొని ఉండలేక ఇబ్బంది పడ్డారు.

భూపాలపల్లి రూరల్: రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాకంగా చేపట్టిన రెండో విడత కంటివెలుగు కార్యక్రమంలో ప్రతి ఒక్కరూ కంటి పరీక్షలు చేయించుకోవాలని జెడ్పీ వైస్ చైర్‌పర్సన్ కళ్లెపు శోభ అన్నారు. కంటి వెలుగు కార్యక్రమంలో భాగంగా గురువారం మండలంలోని కొంపెల్లి గ్రామంలో ఎంపీపీ లావణ్యతో కలిసి కంటి వెలుగు శిబిరాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో డీపీఓ ఆశాలత, సర్పంచ్ కవితదేవేందర్, కార్యదర్శి స్వప్నతో పాటు తదితరులు పాల్గొన్నారు.

ఆజాంనగర్‌లో..

మండలంలోని ఆజాంనగర్ గ్రామంలో సర్పంచ్ గొవిందుల రాజమ్మ కంటి వెలుగు కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా రాజమ్మ మాట్లాడుతూ.. కంటి వెలుగును సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ అనిల్ కుమార్, ఎంపీఓ నాగారాజు, ఎంపీటీసీ జంగ సునీత, టీఆర్‌ఎస్ నాయకులు గొవిందుల శ్యాం, మెడికల్ ఆఫీసర్లు ప్రమోద్, సదానందం, శశిధర్, తదితరులు పాల్గొన్నారు.

మహదేవపూర్: మండలంలోని అంబటిపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, అంబటిపల్లిలో ఏర్పాటు చేసిన కంటివెలుగు శిబిరాలను డీఎల్‌పీఓ సుధీర్, ఎంపీపీ రాణిభాయి గురువారం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ జగదీశ్, జెడ్పీటీసీ అరుణ, సర్పంచ్‌లు విలాస్‌రావు, శ్రీపతి బాపు, ఎంపీడీవో శంకర్ నాయక్, ఎంపీటీసీ సుధాకర్, కంటి వెలుగు సిబ్బంది పాల్గొన్నారు. కాగా, కంటివెలుగు శిబిరాల్లో మరుగుదొడ్లు అందుబాటులో లేకపోవడంతో అక్కడకు వచ్చిన వృద్ధులు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. దీంతో పంచాయతీ సిబ్బంది అప్పటికప్పుడే మరుగుదొడ్ల నిర్మాణానికి తవ్వకాలు చేపట్టారు.

మల్హర్: మండలంలోని తాడిచర్ల ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో నిర్వహిస్తున్న రెండవ విడత కంటి వెలుగు కార్యక్రమాన్ని ఎంపీపీ చింతలపల్లి మల్హల్ రావు, రుద్రారం గ్రామంలో సర్పంచ్ ధనలక్ష్మి గురువారం ప్రారంభించారు. వైద్యాధికారులు వంశీకృష్ణ, స్వాతి, ఎంపీడీఓ నర్సింహమూర్తి, పీఏసీఎస్ చైర్మన్ మల్క ప్రకాష్‌రావు, సర్పంచ్ సుంకరి సత్తయ్య, ఎంపీటీసీ రావుల కల్పన మొగిళి, కంటి వెలుగు ఇంచార్జీ రామరావు, డీడీఓ ప్రమోద్, వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



కాటారం: కంటి వెలుగు కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే శ్రీధర్‌బాబు, జెడ్పీ చైర్‌పర్సన్ శ్రీహర్షిణి



వెలిశాలలో..

మహాముత్తారం: కంటివెలుగు కార్యక్రమాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఎస్సీకార్పొరేషన్ ఈడీ మండల ప్రత్యేకాధికారి వెంకటేశ్వర్లు అన్నారు. గురువారం మండలకేంద్రంలో ఏర్పాటు చేసిన కంటివెలుగు కార్యక్రమాన్ని అధికారులు, ప్రజాప్రతినిధులు ప్రారంభించారు. అనంతరం మీనాజిపేటలో ఏర్పాటు చేసిన కంటివెలుగు కార్యక్రమాన్ని పరిశీలించి అధికారులకు, వైద్యసిబ్బందికి పలు సూచనలు సలహాలు చేశారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ మందల లత, జెడ్పీటీసీ లింగమ్ల శారద, ఎంపీపీ సుభద్ర, వైస్‌ఎంపీపీ గంట ఉమా, ఎంపీడీఓ రవీంద్రనాథ్, ఎంపీటీసీ శ్రీపతి సురేష్ ,వైద్యాధికారులు సందీప్,శ్రీనివాస్,మమత, పంచాయితీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



తాడిచర్లలో కంటి వెలుగు కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్న ఎంపీపీ మల్హల్‌రావు

'కంటి వెలుగు'పై అవగాహన

మల్హర్: మండలంలోని రుద్రారం గ్రామంలో రెండో విడుత కంటి వెలుగు కార్యక్రమంపై తెలంగాణ సాంస్కృతిక సారధి కమ్మల ప్రవీణ్‌కుమార్ బృందం గురువారం కళజాతా ప్రోగాం నిర్వహిస్తు గ్రామస్తులకు అవగాహన కల్పించారు. ప్రతి ఒక్కరికీ కంటి పరీక్షలు నిర్వహించి, కంటి సమస్యలు ఉన్నవారికి కంటి అద్దాలు అందించడం జరగుతుందని వెల్లడించారు. ప్రతి ఒక్కరూ ఈ కార్యక్రమాన్ని సద్వినియోగం సూచించారు. ఈ కార్యక్రమంలో కళాకారులు సురేందర్, శిరీష, సుమలత, గ్రామస్తులు పాల్గొన్నారు.

టేకుమట్ల/రేగొండ: టేకుమట్ల, రేగొండ మండల కేంద్రాలతో పాటు ఆయా మండలాల్లోని వెలిశాల, రంగయ్యపల్లి, రాజక్కపల్లిలో కంటి వెలుగు కార్యక్రమాన్ని గురువారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ డీఎంహెచ్ఓ కొమురయ్య, ఎంపీపీ రెడ్డి మల్లారెడ్డి, పున్నం లక్ష్మీరవి, జెడ్పీటీసీలు పులి తిరుపతిరెడ్డి, సాయిని విజయ, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

మొగుళ్లపల్లి: మండలకేంద్రం, మొట్లపల్లి జెడ్పీహెచ్ఎస్ పాఠశాల ఆవరణలో ప్రాథమిక వైద్యాధికారులు నాగరాణి, నవిత ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కంటి వెలుగు కార్యక్రమాన్ని ఎంపీపీ యార సుజాత సంజీవరెడ్డి, జెడ్పీటీసీ జోరుక సదయ్య, సర్పంచ్‌లు ధర్మారావు, పద్మ వెంకట్‌రెడ్డి గురువారం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో స్పెషల్ ఆఫీసర్ సునీత, ఎంపీడీఓ కృష్ణవేణి ఉన్నారు.



టేకుమట్లలో పేర్లు నమోదు చేస్తున్న సిబ్బంది



రేగొండలో..



భూపాలపల్లి రూరల్: ఆజాంనగర్‌లో ప్రారంభిస్తున్న సర్పంచ్ రాజమ్మ, అధికారులు



మొగుళ్లపల్లిలో..



మల్హర్: అవగాహన కల్పిస్తున్న కళాకారులు

గ్రామాల అభివృద్ధే ప్రభుత్వ ధ్యేయం



సీసీ రోడ్ల నిర్మాణానికి శంకుస్థాపన చేస్తున్న ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి

చిట్యాల: గ్రామాల అభివృద్ధే ధ్యేయంగా రాష్ట్ర ప్రభుత్వ కృషి చేస్తుందని ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి అన్నారు. గురువారం మండలంలోని లక్ష్మీపూర్‌తండా, దూత్‌పల్లి గ్రామాల్లో సీసీ రోడ్డు నిర్మాణాలకు ఎమ్మెల్యే శంకుస్థాపన చేశారు. అనంతరం మండలంలోని కుమ్మరిపల్లి, ఒడితల గ్రామాలలో కంటివెలుగు కార్యక్రమంలో పాల్గొన్నారు. ప్రభుత్వం నిర్వహించే కంటి వెలుగు కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ దావు వినోద వీరారెడ్డి, జెడ్పీటీసీ గొర్రె సాగర్, మండల స్పెషల్ ఆఫీసర్ శైలజ, ఎంపీడీఓ రామయ్య, తహసీల్దార్ సమ్మయ్య, ఆయా గ్రామాల సర్పంచ్‌లు ఎర్రబెల్లి సాంబలక్ష్మీ భద్రయ్య, జవహర్‌లాల్ నాయక్, పులి వెంకటేష్, బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు ఆరెపల్లి మల్లయ్య, పీఏసీఎస్ చైర్మన్ కుంభం క్రాంతి కుమార్‌రెడ్డి, సర్పంచ్‌ల ఫోరం మండల అధ్యక్షుడు రత్నాకర్‌రెడ్డి, జంబుల తిరుపతి పాల్గొన్నారు.

నిర్వాసితులకు ఉపాధి కల్పించాలి

మల్హర్: బొగ్గు సేకరణలో భాగంగా తాడిచర్ల, కాపురం గ్రామంలో భూములు, ఇళ్లు కోల్పోయిన నిర్వాసితులకు తాడిచర్ల ఓపెన్‌కాస్ట్‌లో ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించాలని భూ నిర్వాసితుల సంఘం అధ్యక్షుడు దండు రమేశ్ కోరారు. ఈ మేరకు మండలంలోని తాడిచర్ల ఏఎమ్మార్ కార్యాలయంలో పీఆర్‌ఓ మల్లేష్‌కు భూ నిర్వాసితుల సంఘం నాయకులు గురువారం వినతిపత్రం సమర్పించారు. అనంతరం రమేశ్ మాట్లాడుతూ.. గతంలో ఇచ్చిన హామీ మేరకు ఉపరితల బొగ్గు గనిలో చివరి గుంట వరకు భూమి కోల్పోయిన నిర్వాసితులకు ఉపాధి కల్పించాలన్నారు. సంబంధిత నిర్వాసిత కుటుంబాల్లో ఉద్యోగం చేసే వారు లేకుంటే ఎలాంటి షరతులు లేకుండా వారు సూచించిన వారికి ఇవ్వాలని తెలిపారు. గని పరిధిలో నివసిస్తున్న ఎస్సీ, ఎస్టీ మహిళలకు సీఎస్ఆర్ ఫండ్ కింద ఉపాధి కల్పించి వారిని ఆదుకోవాలని విన్నవించారు. ఈ కార్యక్రమంలో సంఘం ప్రధాన కార్యదర్శి అక్కపాక సమ్మయ్య, నిర్వాసితులు కేసారపు చంద్రయ్య, రామిడి గట్టయ్య, ఆర్ని సత్యనారయణ, రావుల అంజనేయులు, ఇందారపు ప్రభాకర్, బొబ్బిలి రాజు, వార్డు సభ్యుడు కుంట సదానందం తదితరులు పాల్గొన్నారు.



పీఆర్‌ఓకు వినతిపత్రం ఇస్తున్న నిర్వాసితులు

ట్రాక్టర్ బోల్తా.. డ్రైవర్‌కు గాయాలు

భూపాలపల్లి రూరల్: ట్రాక్టర్ బోల్తా పడి డ్రైవర్‌కు గాయాలైన సంఘటన భూపాలపల్లి మండలంలోని వజినపల్లి గ్రామంలో గురువారం సాయంత్రం చో టుకొంది. గ్రామస్తులు తెలిపిన వివరాల ప్రకారం.. గణపురం మండలంలోని గాంధీనగర్ గ్రామానికి చెందిన మోటపోతుల రాజు విద్యుత్ సామగ్రిని తీసుకెళ్లె ట్రాక్టర్‌కు డ్రైవర్‌గా విధులు నిర్వహిస్తున్నాడు. ఈ క్రమంలో వజినపల్లి నుంచి నేరేడుపల్లి అమ్లేట్ విలేజ్ కొత్తపల్లికి విద్యుత్ పోల్స్‌ను ట్రాక్టర్‌లో తీసుకెళ్తుండగా వజినపల్లి గ్రామ శివారున ట్రాక్టర్ అదుపు తప్పి బోల్తా పడింది. డ్రైవర్ రాజుకు తీవ్ర గాయాలు కావడంతో 108 ద్వారా వరంగల్‌లోని ఎంజీఎంకు తరలించినట్లు తెలిపారు.



108 వాహనంలో క్షతగాత్రుడు

'కంటి వెలుగు'కు ప్రచారం లేక వెలవెల!



ఖాళీగా ఉన్న కుర్చీలు

కాళేశ్వరం: రెండవ విడత కంటి వెలుగును మండలంలోని కాళేశ్వరంలో జెడ్పీసీఈఓ రఘువరణ్, సర్పంచ్ వసంత, ఎంపీటీసీ మమత, కంటి వెలుగు ఇన్‌చార్జ్ రవి, పీహెచ్‌సీ వైద్యాధికారి సుస్మితలు గురువారం ప్రారంభించారు. రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా తీసుకున్న ఈ కార్యక్రమానికి కాళేశ్వరంలో మాత్రం అధికారుల తీరుతో వెలవెలబోయింది. ప్రజలకు సమచారం లేక ఆస్పత్రి బయట వేసిన కుర్చీలన్ని కాళీగా దర్శనమిచ్చాయి. కూలి పనులకు వెళ్లకుండా కంటి వెలుగుకు వస్తే సీరియల్ ప్రకారం పంపకుండా కొంచెం పలుకుడి ఉన్నవాళ్లను ముందుగా పంపారని కొంత మంది అక్కడి సిబ్బందిపై ఆగ్రహం వ్యక్తం చేశారు. మొదటి రోజు గ్రామస్తులు కంటి పరీక్షలు రాలేకపోవడంతో ఆస్పత్రి వెలవెలబోయి దర్శనమిచ్చింది.

దరఖాస్తుల ఆహ్వానం

కాటారం: మండల కేంద్రంలోని తెలంగాణ గిరిజన బాలికల గురుకుల కళాశాలలో పలు సబ్జెక్టులు బోధించుటకు పార్ట్ టైం ప్రతిపాదికన ఎస్టీ మహిళా ఉపాధ్యాయినుల నుంచి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు ప్రిన్సిపాల్ లలితాదేవి గురువారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. 5 నుంచి 10వ తరగతి వరకు ఫిజికల్ సైన్స్, బయోసైన్స్, సోషల్, ఆంగ్లం, గణితం సబ్జెక్టులు బోధించుటకు ఖాళీ ఉన్నట్లు తెలిపారు. సంబంధిత సబ్జెక్ట్‌లలో డిగ్రీ, పీజీ, బీఎడ్ అర్హత కల్గిన ఎస్టీ ఉపాధ్యాయినులకు మాత్రమే అవకాశం ఉన్నట్లు ప్రిన్సిపాల్ పేర్కొన్నారు. అర్హత, ఆసక్తి కల్గిన అభ్యర్థునులు ఒరిజినల్ సర్టిఫికెట్స్‌తో పాటు ఒక జిరాక్స్ సెట్ తీసుకొని ఈ నెల 21న ఉదయం 10 గంటలకు కళాశాలలో నిర్వహించే డెమోకు హాజరు కావాలని ప్రిన్సిపాల్ కోరారు.

లైసెన్స్‌లు అందజేత



లైసెన్స్‌లు అందజేస్తున్న నాయకులు

కాళేశ్వరం: మహదేవపూర్ మండలం పలుగుల గ్రామంలో తెలంగాణ ప్రభుత్వం గోదావరి నదిలో చేపలు పట్టుకునేందుకు లైసెన్స్‌లు జిల్లా మత్స్యశాఖ ఆధ్వర్యంలో జారీ అయ్యాయి. దీంతో గురువారం గ్రామంలోని 24 మంది మత్స్యకారులకు లైసెన్స్‌లను బీఆర్‌ఎస్ పార్టీ నాయకులు రేవెల్లి నాగరాజు, బర్ల కుమార్‌లు అందజేశారు. మాజీ సర్పంచ్ రాజయ్య తదితరులు ఉన్నారు.

నాణ్యమైన భోజనం అందించాలి

మంథని ఎమ్మెల్యే దుద్దిళ్ల శ్రీధర్‌బాబు

కాటారం: విద్యార్థులకు నాణ్యతతో కూడిన మధ్యాహ్న భోజనం అందించాలని మంథని ఎమ్మెల్యే శ్రీధర్‌బాబు నిర్వాహకులకు సూచించారు. మండలంలోని కొత్తపల్లి జెడ్పీహెచ్‌ఎస్ పాఠశాలను గురువారం ఆయన తనిఖీ చేశారు. సౌకర్యాలపై ఆరాతీసి భోజన నాణ్యతను పరిశీలించారు. విద్యార్థులను సమస్యలు అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులకు అసౌకర్యాలు కలుగకుండా చూసుకోవాలని ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులను ఆదేశించారు. ప్రైవేట్‌కు దీటుగా విద్యా బోధన సాగించాలని తెలిపారు.

ఎమ్మెల్యే పరామర్శ..

కాటారం మండలకేంద్రంలోని గారెపల్లిలో ఇటీవల మృతిచెందిన పాత్రికేయుడు వేముల శ్రీశైలంగౌడ్ కుటుంబాన్ని ఎమ్మెల్యే శ్రీధర్‌బాబు పరామర్శించారు. ధన్వాడలో అనారోగ్యంతో బాధపడుతున్న పైడాకుల మహేందర్, లక్ష్మిరాజంలను పరామర్శించారు. ఎమ్మెల్యే వెంట ఎంపీపీ పంతకాని సమ్మయ్య, మండల అధ్యక్షుడు వేమునూరి ప్రభాకర్‌రెడ్డి, మహిళా అధ్యక్షురాలు జాడి మహేశ్వరి, ఎంపీటీసీ మహేశ్ రవీందర్‌రావు, సర్పంచ్‌లు తెప్పెల దేవేందర్‌రెడ్డి, అంగజాల అశోక్, ఆజ్మీర రఘురాం, ఎస్సీ సెల్ అధ్యక్షుడు గద్దల రమేశ్, కడారి విక్రమ్, తోడె మాధవరెడ్డి ఉన్నారు.



విద్యార్థులతో మాట్లాడుతున్న శ్రీధర్‌బాబు

చిన్నకోడెపాకను మండలంగా ప్రకటించాలి

టేకుమట్ల(రేగొండ): రేగొండ మండలంలోని చిన్నకోడెపాకను నూతన మండలంగా ప్రకటించాలని కోరుతూ తహసీల్దారు కార్యాలయం ఎదుట గురువారం ప్లకార్డులతో నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా బహుజన ఫెడరేషన్ కేయూ ఇన్‌చార్జ్ బొట్ల మనోహర్ మాట్లాడుతూ.. రేగొండ మండలంలో అతిపెద్ద రెవెన్యూ గ్రామమైన చిన్నకోడెపాకను నూతన మండలంగా ప్రకటించకపోవడం సరైంది కాదన్నారు. మండలానికి కావల్సిన అన్ని సౌకర్యాలున్నాయని ఇప్పటికైనా అధికారులు పునరాలోచించాలని డిమాండ్ చేశారు. నాలుగు సంవత్సరాలుగా గ్రామాన్ని నూతన మండలంగా ప్రకటించాలని ఎమ్మెల్యేకు వినతిపత్రాన్ని సైతం అందించామన్నారు. కానీ నూతన మండలంగా ప్రకటించకుండా మరో గ్రామాన్ని నూతన మండలంగా ప్రకటించారని అన్నారు. ఈ కార్యక్రమంలో కుమార్, గణేష్, దిలీప్, గణేష్, శ్రీకాంత్, వంశీ, ప్రశాంత్, తదితరులు పాల్గొన్నారు.



నిరసన తెలుపుతున్న గ్రామస్తులు

రక్తదాతకు సన్మానం

ఏటూరునాగారం: మండల కేంద్రానికి చెందిన కాళ్ల రామకృష్ణ 13 సార్లు రక్తదానం చేసి అందరికి ఆదర్శంగా నిలిచారని బీఆర్‌ఎస్ పార్టీ టౌన్ అధ్యక్షుడు ఖాజాపాషా అన్నారు. గురువారం మండల కేంద్రంలోని బ్లడ్ బ్యాంక్ కేంద్రంలో రామకృష్ణను ఘనంగా సన్మానించారు. అనంతరం ఖాజా మాట్లాడుతూ.. ఆపదలో ఉన్న వ్యక్తులకు జిల్లాని బ్లడ్ బ్యాంక్ గ్రూపు, అందులోని సభ్యులు వేలాది మందికి రక్తదానం చేశారన్నారు. బ్లడ్ డోనర్స్ అధ్యక్షుడు సయ్యద్ వహీద్, మురళి, నిర్మల పాల్గొన్నారు.